Publication	Sakshi
Date	29.10.2017
Edition	Chennai
Page No	05

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- మంత్రి కే. పాండ్యరాజన్
- ఘనంగా ఆర్‌ఈసీ 20వ వార్షికోత్సవం

టీ.నగర్: కొత్త డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం జీవితాలపై ప్రభావం చూపుతున్న తరుణంలో యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా పలువురికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర అధికార భాష, తమిళ సంస్కృతి శాఖ మంత్రి కె.పాండ్యరాజన్ తెలిపారు. చెన్నై, తండలం రాజ్యలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల (ఆర్‌ఈసీ)లో శనివారం 20వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో ఆర్‌ఈసీ టెక్ లాంజ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కే. పాండ్యరాజన్, మాజీ కేంద్ర నౌకాయాన శాఖా మంత్రి జీకే వాసన్, అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,(ఇంజినీరింగ్) డైరెక్టర్ టి.మణికంఠన్ విచ్చేశారు. రాజ్యలక్ష్మి ఇన్‌స్టిట్యూషన్స్, చైర్‌పర్సన్ డాక్టర్ తంగం మేఘనాథన్, అడ్వైజర్ డాక్టర్ సీఆర్ ముత్తుకృష్ణన్, రాజ్యలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎన్ మురుగేశన్ పాల్గొన్నారు. సదస్సులో కే. పాండ్యరాజన్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన కారణంగా యువతకు ఉద్యోగాల అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. జీకే వాసన్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యతోనే సరిపుచ్చుకోకుండా నైతిక విలువలు, నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మణికంఠన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మార్పులకు అనుగుణంగా వారి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ముందుగా డాక్టర్ సీఆర్ ముత్తుకృష్ణన్ స్వాగతోపన్యాసం చేశారు. డాక్టర్ తంగం మేఘనాథన్ అధ్యక్షోపన్యాసం గావించారు. కళాశాలలో 15 ఏళ్లకు పైగా సేవలందించిన మాజీ ప్రిన్సిపల్స్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని సత్కరించారు. చివరిగా డాక్టర్ ఎస్ఎన్ మురుగేశన్ వందన సమర్పణ చేశారు.

ఆర్‌ఈసీ టెక్‌లాంజ్ ప్రారంభిస్తున్న జీకే వాసన్, పక్కన పాండ్యరాజన్, తంగం మేఘనాథన్